RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 282 పేజీలు : 6 వెల: రూ : 2 శుక్రవారం, 1 - మార్చి 2024

## 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్.. విడుదల చేసిన సీఎం రేవంత్



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయింది. మొత్తం 11,062 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివిడుదల చేశారు. వీటిలో స్కూల్ అసిస్టెంట్ 2,629, భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) 796 పోస్టులు ఉన్నాయి. మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తు చేసుకునేవారు ఫీజు రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది.డీఎస్సీ రాత పరీక్షలను కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డిలో పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే పరీక్షలు ఎప్పుడు ఉంటాయనే విషయాన్ని ప్రకటించలేదు. కాగా, రాష్ట్రంలో గత ఏడాది 5,089 టీచర్ల భర్తీకి జారీ చేసిన పాత డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేసిన విషయం తెలిసిందే. అప్పట్లో దరఖాస్తు చేసుకున్న వారు తాజాగా మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు

# సివిల్, క్రిమినల్ కేసుల్లో స్టే ఆర్డర్

## ఆటోమేటిక్‌గా రద్దు కాదు: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: సివిల్, క్రిమినల్ కేసుల్లో దిగువ కోర్టు లేదా హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ ఉత్తర్వులు ఆరు నెలల తర్వాత ఆటోమేటిక్‌గా రద్దు కావని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. దిగువ కోర్టుల స్టే ఆర్డర్‌లను ప్రత్యేకంగా పొడిగించకపోతే అవి రద్దు అవుతాయన్న 2018 నాటి సుప్రీంకోర్టు తీర్పుతో తాము ఏకీభవించడం లేదని రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది.కాగా, కేసుల పరిష్కారానికి కాలక్రమాన్ని నిర్ణయించడం రాజ్యాంగ ధర్మాసనం, సుప్రీంకోర్టు, హైకోర్టులు మానుకోవాలని రాజ్యాంగ ధర్మాసనం సూచించింది. కేవలం అసాధారణ పరిస్థితులలో మాత్రమే అలా చేయవచ్చని పేర్కొంది. ఈ మేరకు వేర్వేరుగా రెండు ఏకకాల తీర్పులను గురువారం ప్రకటించింది. సివిల్, క్రిమినల్ కేసుల్లో స్టే ఆర్డర్ ఆటోమేటిక్‌గా రద్దు కాదని న్యాయమూర్తి ఏఎస్ ఒకా తెలిపారు. అలాగే మార్గదర్శకాలకు సంబంధించి విడిగా, ఏకకాలిక తీర్పును న్యాయమూర్తి పంకజ్ మిథాల్ వెల్లడించారు

## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా

# వేగం పెంచిన సీఎం జగన్



ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలకు ముందే రాజకీయం రసవతరంగా మారింది. ఫిబ్రవరి 29 గురువారం మధ్యాహ్నం 3గంటలకు తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మేనిఫెస్టో పై సీఎం జగన్ కీలక సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే సిద్దం పేరుతో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేసి ప్రజల్లోకి ఎంట్రీ ఇచ్చిన సీఎం జగన్ మరో కీలక అంశంపై ఫోకస్ పెట్టారు. ఒకవైపు టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థుల జాబితా విడుదలైనప్పటి నుంచి ఏపీలో రాజకీయ వాతావరణంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. పైగా ఈరోజు తాడేపల్లిలో వైసీపీ మ్యానిఫెస్టోపై సీఎం జగన్ పార్టీ సీనియర్ నేతలతో కీలక సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే 8 జాబితాల్లో నియోజకవర్గ ఇంచార్జులను ప్రకటించి ముందుకు వెళ్తున్న వైసీపీ మ్యానిఫెస్టోపై దృష్టిపెట్టింది. గతంలో ప్రకటించి అమలు చేసిన నవరత్నాలుతో పాటు, కొత్త పథకాలు, రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీని మేనిఫెస్టో పెట్టె ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై సీనియర్ నేతల అభిప్రాయాలను అడిగి తెలుసుకోనున్నారు. అంతేకాకుండా ఈసారి మహిళల కోసం మరిన్ని కొత్త పథకాలు అమలుపై దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. దీనిపై కూడా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.వైనాట్ 175 అని భారీ లక్ష్యంతో అభ్యర్థులను ప్రకటిస్తూ ముందుకు సాగుతున్న సీఎం వైఎస్ జగన్ ఈసారి రాజకీయ వ్యూహాలకు పదును పెంచారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపే మేనిఫెస్టో ప్రకటించాలని సీఎం జగన్ భావిస్తున్నారు. గతపాలనలో సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేసిన సీఎం జగన్ ఈసారి కూడా దానిని అధారంగా చేసుకునే అర్హులకు మరింత లబ్ధి చేకూర్చాలనే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టీడీపీ సూపర్ సిక్స్ అంటూ కొన్ని పథకాలను ప్రకటించింది. వీటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మాజీ మంత్రి లోకేష్ మొన్న జరిగిన బహిరంగ సభలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలోనే సూపర్ సిక్స్ కు ధీటుగా తమ మ్యానిఫెస్టోను రూపొందించాలనే ఆలోచనతో సీఎం జగన్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి ఎలాంటి పథకాలు అందించనున్నారు అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగాలు..

# నేరుగా ఇంటర్వ్యూతో ఎంపిక..



తెలంగాణ ఆర్టీసీ ఇటీవల వరుసగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేస్తోంది. తాజాగా రాష్ట్రంలోని పలు డీపోల్లో ఉన్న ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన తెలంగాణ ఆర్టీసీ తాజాగా మరో నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తార్నాకలో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో ఉన్న పలు ఖాళీలను భర్తీ చేయనున్నారు. నోటిఫికేషన్‌లో భాగంగా ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఏయే విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి.? ఎలా దరఖాస్తు చేసుకోవాలి.? లాంటి పూర్తి వివరాలు మీకోసం.నోటిఫికేషన్‌లో భాగంగా తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటిలో ప్రొఫెసర్ -01, అసిస్టెంట్ ప్రొఫెసర్ -03, ట్యూటర్ %--% 02 ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులకు ఎంఎస్సీ నర్సింగ్ చేయటంతో పాటు అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తారు. ఎంపికైన అభ్యర్థులకు పోస్టుల ఆధారంగా నెలకు రూ. 20 వేల నుంచి రూ. 50 వేల వరకు అందిస్తారు. అభ్యర్థులను నేరుగా ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు.ఇంటర్వ్యూను మార్చి 04, 2024 తేదీన నిర్వహించనున్నారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. తార్నాకలోని టీఎస్ఆర్టీసీ నర్సింగ్ కాలేజీలో చేపట్టనున్నారు. పూర్తి వివరాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి. అలాగే సందేహాల కోసం 7075009463, 8885027780 ఫోన్ నంబర్లను కూడా సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

# హైలైట్స్

## రోడ్డెక్కిన సోయా రైతులు..ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టాలని రాస్తారోకో



జైనథ్, ఫిబ్రవరి 29 : సోయా కొనుగోళ్లను నిలిపివేయడాన్ని నిరసిస్తూ గురువారం ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని అంతర్రాష్ట్ర రహదారిపై రైతులు నాయకులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంటపాటు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ, రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేర్ లింగారెడ్డి మాట్లాడుతూ.. జైనథ్, బేల, ఆదిలాబాద్ మార్కెట్ యార్డుల్లో సోయా కొనుగోళ్ల పేరిట మార్క్‌ఫెడ్ ఒక రోజు ప్రారంభించి నిలిపివేసిందని మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు, ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు ఎన్ఆర్ఈజీఎస్ పనులపై ఉన్న శ్రద్ధ రైతుల సంక్షేమంపై లేదన్నారు. మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తుందన్న నమ్మకంతో రైతులు సోయ నిల్వలను తీసుకొచ్చి పడరాని పట్లు పడుతున్నారన్నారు.మరో వారంలో సోయా, శనగ ఉత్పత్తులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మనోహర్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం.ప్రహ్లాద్, గిమ్మ ఎంపీటీసీ కోల భోజన్న, అకోలి సర్పంచ్ కేశవ్, జైనథ్ మార్కెట్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## టెక్సాస్‌ను కమ్మేసిన కార్చిచ్చు..



అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రాన్ని కార్చిచ్చు కమ్మేసింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన ఈ కార్చిచ్చుకు ఎండిపోయిన గడ్డి, గాలి తోడు కావడంతో చూస్తుండగానే మంటలు రెట్టింపయ్యాయి. ఈ కార్చిచ్చు కారణంగా అక్కడి ప్రభుత్వం పరిసరాల్లోని చాలా చిన్నచిన్న గ్రామాలను ఖాళీ చేయించింది. ఆ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబాట్ పరిస్థితిని సమీక్షించి 60 కౌంటీల్లో విపత్తుగా ప్రకటించారు.దాదాపు 780 కిలోమీటర్ల పరిధిలోని 2,00,000 ఎకరాల్లో ఉన్న వృక్షాలను ఈ అగ్నికీలలు దహించివేశాయి. టెక్సాస్ ఏ అండ్ ఎం ఫారెస్ట్ సర్వీస్ ఈ కార్చిచ్చుకు కారణాలను మాత్రం వెల్లడించలేదు. రాష్ట్ర ఉత్తర భాగంలోని ఇరుగ్గా ఉండే ప్రాంతంలో ఈ అగ్ని వ్యాపించడంతో తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. రాష్ట్ర ప్రజలు తమ కార్యక్రమాలను తగ్గించుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని, ఆత్మీయులను రక్షించుకోవాలని గవర్నర్ అబాట్ సూచించారు.

## తెలంగాణకు కేంద్రం అందించిన మరో వరం..

## పౌర విమానయాన పరిశోధనా కేంద్రం: కిషన్ రెడ్డి



వాస్తవ తెలంగాణ న్యూస్ : హైదరాబాద్‌లో పౌర విమానయాన పరిశోధనా కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. బేగంపేట విమానాశ్రయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ సంస్థను ప్రారంభించనున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ మార్చి 4,5 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రధాని టూర్‌కు సంబంధించిన షెడ్యూల్ సైతం ఖరారైంది. ఈ పర్యటనలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పరిధిలో ఏర్పాటు చేసే వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. వీటిలో ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ కూడా ఒకటి. మార్చ 5వ తేదీన మోదీ ఈ సెంటర్‌ను ప్రారంభిస్తారు.ఈ విషయమై తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణకు నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తోన్న మరో బహుమతి ఈ సెంటర్ అని కిషన్ రెడ్డి అన్నారు. సివిల్ ఏవియేషన్ రంగంలో సరికొత్త టెక్నాలజీకి ఈ సెంటర్ నాంది పలుకుతుందని కిషన్ రెడ్డి అన్నారు. భారతదేశంలో 'గ్రిహ-5' ప్రమాణాలతో నిర్మించిన తొలి సెంటర్ ఇదేనన్నారు.ఈ సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ సెంటర్ ద్వారా ఎయిర్ నావిగేషన్ సర్వీసెస్‌కు అవసరమైన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సదుపాయాలను అందిస్తారు. ఈ సెంటర్‌లో నెట్‌వర్క్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సెంటర్, డేటా మేనేజ్‌మెంట్ సెంటర్, సైబర్ సెక్యూరిటీ అండ్ థ్రెట్ అనలసీస్ ల్యాబ్స్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. తెలంగాణలో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేసినందుకు నరేంద్ర మోదీకి కిషన్ రెడ్డి ధన్యవాదాలు

# ఇచ్చిన మాట నిలబెటుకున కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్




**–చిల్కానగర్ డివిజన్ లో ని కుమ్మరి సంఘం వైకుంటాడామా పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల**

చిలుకా నగర్, ఫిబ్రవరి 29 (వాస్తవ తెలంగాణ ): చిల్కానగర్ డివిజన్ లోనీ కావేరి నగర్ కల్వర్టు దగర కుమ్మరి సంఘం వైకుంత ధామం పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ పనులు సకాలంలో పూర్తి చేయాలని, పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ని ఆదేశించడం జరిగింది. అదే విధంగా అధికారులు పనులు జరిగే సమయంలో రోజు పర్యవేక్షించలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు వైకుంత ధామం అందుబాటలోకి తేవాలని ఆదేశించడం జరిగింది. జిహెచ్ఎంసి ఎలక్షన్ లో భాగంగా ఇచ్చిన మాట నిలబెటుకున కార్పోరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ కు కుమ్మరి సంఘం నాయకులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ. రాజ్ కుమార్ ,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , ఎదుల కొండల్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ , ముద్దాం శ్రీనివాస్ యాదవ్ ,బాణాల నారాయణ్ రెడ్డి , శ్యామ్, బాలు ,కుమ్మరి సంఘం నాయకులు గుమి డేల్లీ మల్లేష్ ,పెంటయ్య , యాదయ్య అశోక్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలకు సిద్ధంకండి: పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, ఫిబ్రవరి 29 ( వాస్తవ తెలంగాణ ): లోక్ సభ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరి పార్లమెంటులో మరో సారి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో డివిజన్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీదేవి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ పరమేశ్వర్ రెడ్డి ,బొంతు శ్రీదేవి లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ సీతారాం రెడ్డి ,అంజి రెడ్డి ,చెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ,యాదగిరి ,నాగిళ్ల బాల్ రెడ్డి ,సత్తి రెడ్డి



,పెద్ది నాగరాజ్ ,గోపాల్ యాదవ్ ,ఆనంద్ గౌడ్ ,బోడిగా ప్రభాకర్ గౌడ్ ,ప్రభాకర్ రెడ్డి ,శ్రీకాంత్ ,శ్రవణ్ కుమార్ గౌడ్, లింగం నాయక్ ,ముస్తాక్ ,వెంకటేష్ గౌడ్ ,ఖదీర్ ,శివ గౌడ్ ,క్రాంతి ,హీరాలాల్ నాయక్ ,వీరన్న నాయక్ ,శివకుమార్ గౌడ్ ,యాదగిరి గౌడ్ పాల్గొన్నారు

# మల్లికార్జున స్వామి వారి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




ఉప్పల్, ఫిబ్రవరి 29 ( వాస్తవ తెలంగాణ ):శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం లో ఐదవ రోజు స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వీరికి ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి, వేదపండితులతో కలిసి పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. మొదట శ్రీ స్వామి వారి దర్శనమనంతరం చండీ హోమం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. స్వామి వారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్ర పటంతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీ గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో చేరిన వెంటనే బంపర్ ఆఫర్..



**మాజీ ఐఏఎస్ కు టికెట్ ఖరారు చేసిన సీఎం జగన్..**

కర్నూలు ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారు మాజీ సీనియర్ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్. ఇటీవలే విఆర్‌యస్ తీసుకొని వైసీపీలోకి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు ఈయన. ఈరోజు తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఇంతియాజ్ వైసీపీలో చేరారు. ఆయన్ను వైఎస్ జగన్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇంతియాజ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ పాల్గొన్నారు. వీరిద్దరి సమక్షంలోనే ఇంతియాజ్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు సీఎం జగన్. ఈ విషయాన్ని పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ రామ సుబ్బా రెడ్డి అధికారికంగా వెల్లడించారు. ఎస్వీ మోహన్ రెడ్డి, హఫీజ్ ఖాన్‌కు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చినట్లు తెలిపారు కర్నూలు జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు.

# మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు వివాహానికి హాజరైన గవర్నర్ తమిళసై, కేటీఆర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




ఉప్పల్, ఫిబ్రవరి 29 ( వాస్తవ తెలంగాణ ): హైదరాబాద్ జేఆర్‌సీ కన్వెన్షన్ లో జరిగిన ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనరసింహ కూతురు త్రిష వివాహ వేడుకకు హాజరై త్రిష మణికంతలను వధూవరులను తెలంగాణ గవర్నర్ తమిళసై, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు ఆశీర్వదించారు.

# చిలుకానగర్ లో 11వ టైలర్స్ డే వార్షికోత్సవం




**–నూతన కార్యవర్గం ఎన్నిక**

చిలుకా నగర్, ఫిబ్రవరి 29 ( వాస్తవ తెలంగాణ ): చిలుక నగర్ 11వ టైలర్స్ డే వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. చిలుకానగర్, ఉప్పల్ షాపు యజమానులు అందరూ కలిసి ఈ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని కార్యవర్గం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు జరిపారు. అధ్యక్షులుగా ఏ. సుదర్శన్, ఉపాధ్యక్షులుగా టీ. సిద్దయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎం. శ్రీకాంత్, సెక్రటరీగా బాలాజీ, కోశాధికారిగా రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అశోక్, నాగేశ్వర్ ముఖ్య సలహాదారులుగా డి. ఇమామ్ సాహెబ్, బి. రమేష్, జి. శ్రీశైలం, సయ్యద్ అప్సర్, ఎస్ మధు తదితరులు ఎన్నికయ్యారు.

# సెక్యూరిటీ సిబ్బంది కోసం.హత్యాయత్నం కేసు సృష్టించుకున్న ఉదయ భాస్కర్ గౌడ్




**–మిత్రులతో కలిసి హత్య పథకం పోలీసులకు అడ్డంగా దొరికిన ఉదయభాస్కర్ గౌడ్**

**ఉప్పల్, ఫిబ్రవరి 29 ( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ భగాయత్ లో బిజెపి తెలంగాణ రాష్ట్ర స్వచ్ఛభారత్ అభియాన్ కన్వీనర్ ఉదయ్ భాస్కర్ గౌడ్ పై కత్తులతో దాడి కేసులో పోలీసుల విచారణలో కొత్త ట్విస్ట్ వెలుగులోకి వచ్చాయి. ఉప్పల్ పోలీసుల ఇన్వెస్టిగేషన్ తో బయటపడ్డ కొత్త విషయాలు పోలీసులను అబ్బురపరిచాయి. ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో గురువారం మల్కాజిగిరి డీసీపీ పద్మజ రెడ్డి, ఏసీపీ పురుషోత్తం రెడ్డి ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి, ఎస్సై శంకర్ లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పొలిటికల్ నాయకుడిగా ఎంటర్ అయిన ఉదయ్ భాస్కర్ గౌడ్, గతంలో తనపై అనేక క్రిమినల్ కేసులు ఉండటం వలన, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పర్చుకోవడం కోసం తనపై అటెంప్ట్ మర్డర్ ఉదయ్ భాస్కర్ గౌడ్ సృష్టించుకున్నారని పోలీసులు తెలిపారు. స్నేహితులు వర్కాల శివ గౌడ్, మిరపకాయల సంతోష్ రెడ్డి లతో కలిసి ప్లాన్ సెట్ చేసిన ఉదయ్ భాస్కర్ గౌడ్ ప్లాన్ ను సెట్ చేశాడు. ఫిబ్రవరి నెల 24న ఈ ముగ్గురు, తెలిసిన మరో ఐదుగురితో కలిసి ఉప్పల్ బాగాయత్ లో సాయంత్రం ఫేక్ అటెంప్ట్ మర్డర్ ని సృష్టించారు. ఉదయ్ భాస్కర్ గౌడ్ పై గతంలో నాచారం, కీసర, మాదాపూర్, మేడిపల్లి పోలీస్ స్టేషన్ లలో క్రిమినల్ కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఓ మర్డర్ కేసులో 2018లోనే ఉదయ్ భాస్కర్ గౌడ్ పై మేడిపల్లి పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారు. ఈ ఫేక్ అటెంప్ట్ మర్డర్ కేసులో మొత్తం ఎనిమిది మంది ఉండగా ఆరుగురుని అరెస్టు చేశామని మిరపకాయల సంతోష రెడ్డి, మహేష్ అనే ఇద్దరు పరారీలో ఉన్నారని వారికోసం పోలీస్ టీమ్స్ వెతుకుతున్నట్టు, ఈ ఆరుగురు నిందితుల్ని రిమాండ్ కి తరలిస్తున్నట్లు డీసీపీ పద్మజ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఉదయగిరి టీచర్ కుఘన వీడ్కోలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి దళితవాడ ప్రాథమిక పా-ఠశాల టీచర్ సయ్యద్ తాహిర్ ఆలీ హుసేని కలిమ్, గురువారం ఉద్యోగ విరమణ చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయ మిత్ర బృందం ఆయనను శాలువలు పూలమాలతో సన్మానించి వీడ్కోలు పలికారు అనంతరంకలిం మాట్లాడుతూ 33 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల రామకృష్ణారెడ్డి సుబ్బారెడ్డి షబ్బీర్ తదితర ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నాయి

# పదవీ విరమణ చేసిన ఎంఈఓ కళాధర్ కి ఘన సన్మానం

**ఎంపీపీ తూమాటి విజయ భాస్కర్ రెడ్డి**




చేజర్ల ఫిబ్రవరి 29 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) మండల ప్రథమ విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్ గురువారం రిటైర్ అవుతున్న సందర్భంగా చేజర్ల మెయిన్ పాఠశాల నందు రిటైర్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా ఏఎమ్ఓ జి.సుధీర్ బాబు చేజర్ల మండల ఎంపీపీ తూమాటి విజయ్ భాస్కర్ రెడ్డి రావి పెంచల్ రెడ్డి వివిధ మండల విద్యాశాఖ అధికారులు స్థానిక ఉన్నత ఉన్నత పాఠశా ప్రధానోపాధ్యాయులు హైమావతి మేడం శైలజ మండల రాజకీయ నాయకులు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు బంధుమిత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా వ్యవహరించిన చేజర్ల మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్య మరియు అతిథులు మాట్లాడుతూ కళాధర్ సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులతో అధికారులతో ఎంతో హుందాగా వ్యవహరించే వారిని తెలియజేశారు. కళాధర్ ని గజ పూలమాలలతో దృశ్యాలువాలతో అధికారులు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు.

# ఉదయగిరి దళితవాడ పాఠశాలను ఆకస్మిక తనిఖీ



తనిఖీ నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారి :

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉదయగిరి దళితవాడ పాఠశాలను తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలు నైపుణ్యాలు, మధ్యాహ్నం భోజనము, మనబడి నాడు నేడు పనులను పరిశీలిస్తూ విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నవని ఉపాధ్యాయులను అభినందించారు. మధ్యాహ్నం భోజనమును ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలసి రుచి చూస్తూ భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడగగా వారు బాగుందని ఆనందంతో చెప్పడంతో సంతృప్తి చెంది మధ్యాహ్న భోజన నిర్వాహకులను అభినందిస్తూ ప్రతిరోజు మధ్యాహ్న భోజనం రుచికరముగా మెనూ ప్రకారం చేయాలని తెలియజేశారు. తదుపరి పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలించారు. ఈరోజే పదవీ విరమణ చేస్తున్న ఎస్జీటీ హుస్సేనీ (కలీం ) ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు

# బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : విద్యార్థులు విద్యార్థి స్థాయి నుంచే బాగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఉదయగిరి పోలీస్ సర్కిల్ సీఐ వేల్పుల గిరిబాబు పేర్కొన్నారు ఆయన ఈ సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు జ్ఞాపకాలపై దృష్టి మరల్చకుండా చదువుపై ఏకాగ్రత రూపాలన్నారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు కొత్త వ్యక్తులు తినుబండారాలు ఇస్తే తీసుకోరాదని సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సై ఇంద్రసేనారెడ్డి ప్రిన్సిపాల్ తదితరులు

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి





ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి ఈఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్ష కేంద్ర చీపు డిపార్ట్మెంట్ అధికారులు ఏ రమణ కమలహాసన్ గురువారం తెలిపారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పరీక్షలు మార్చి ఒకటి నుంచి 18వ తేదీ వరకు జరుగుతాయన్నారు మొదటి సంవత్సరం 3 3 5 మంది పరీక్షలకు హాజరవుతారని రెండో సంవత్సరం 3 3 0 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతారని వీరికి 12 గదులు ఏర్పాటు చేశామన్నారు

# పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డీఈఓ



మర్రిపాడు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :జిల్లా ఉప విద్యాశాఖాధికారి రఘురామయ్య పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కాంప్లెక్స్ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అందులో ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి వారికి ప్రశంశా పత్రాలు అందజేశారు. అనంతరం పాఠశాల జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన అమలుతీరును పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు. బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, గ్రామ సర్పంచ్ నరసింహారావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు ఓబుల్ రెడ్డి, బి.టి.ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు ఉమా మహేశ్వర రావు, తిరుపతయ్య, పఠాన్ ఖాన్, విజయ్ కుమార్, బాబు, జయరామయ్య ఖాదరున్నీసా, సుజాత, సీఎంఆర్టీ నాగేశ్వరరావు, కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిమలూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



ఆత్మకూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :ఆత్మకురు మండలం మహిమలూరు గ్రామంలో మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం సాయంత్రం పాఠశాల వార్షికోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఇస్మాయిల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామపంచాయతీ సర్పంచ్ పి చంద్రశేఖర రావు ఎంపీటీసీ ఉద్దాల పెంచల రావు , పాఠశాల %భాజ% కమిటీ చైర్మన్ హరి ఉన్నత పాఠశాల చైర్మన్ శ్రీ ఏ. నాగేశ్వరరావు వెటర్నరీ ఏడి డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి గ్రామ పెద్దలు ఇందుకూరు భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. వక్తలు ప్రసంగిస్తూ మా పాఠశాల విద్యార్థుల ప్రతిభాపాటవాలను ప్రశంసించారు. ఒకటి నుండి ఐదు తరగతుల వరకు విద్యార్థులు ప్రదర్శించిన కళా ప్రదర్శనను ప్రోత్సహించి అభినందించారు. స్థానిక నాయకులు బాబుల్ రెడ్డి చందా హజరత్



శెట్టి మరియు షేక్ రసూల్ బి ఒకటి నుండి 5వ తరగతి వరకు ప్రతిభ కలిగిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. గ్రామస్తుల మరియు దాతల సహకారంతో పాఠశాల వార్షికోత్సవ వేడుకను చాలా ఘనంగా నిర్వహించారు పై కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇస్మాయిల్ ఉపాధ్యాయ సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న ఆశయం : ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్ రెడ్డి.





**జగనన్న ఆశయం..విక్రమన్న సంకల్పం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి.**

ఆత్మకూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :ప్రజాసంక్షమమే జగనన్న ప్రభుత్వ ఆశయమని, ఆశయం, సంక్షేమం, లక్ష్యసఆధన, అభివృద్ధి సిద్ధాంతాల ప్రాతిపదికగా జగనన్న ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆత్మకూరుఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం సంగం మండలం నీలాయపాళెం గ్రామంలో నిర్వహించిన విజయీభవయాత్రలో భాగంగా జగనన్న ఆశయం.. విక్రమన్న సంకల్పం పేరుతో ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందచేశారు. ఒక్క రూపాయి అవినీతికి తావులేకుండా, కులమతాలకు అతీతంగా, అర్హతే ప్రమాణికంగా సాగుతున్న జగనన్న సంక్షేమ సుపరిపాలన కొనసాగేలా ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి సుపరిపాలనకు, సంక్షేమానికి బలమైన పునాది వేశారని, ప్రగతికి ఇది నాంది పలికిందని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలందరికి జగన్నన సంక్షేమాన్ని వివరించేలా ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో తమ నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆశయం, విక్రమన్న సంకల్పం పేరుతో ప్రతి కష్టర్ లో, ప్రతి పంచాయతీలో, ప్రతి మండలంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తారని, ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ విధంగా సుపరిపాలన అందించామో, వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ప్రజలకు వివరించనున్నామని, పారిశ్రామికంగా రాష్ట్రాభివృద్ధి గురించి వివరించనున్నామని అన్నారు. మెనిఫెస్టోకు నిజమైన గౌరవం తెచ్చిన వ్యక్తి జగనన్నే అని, జగనన్న చెబితే తప్పక చేస్తారని ప్రజలంతా నమ్ముతున్నారని, ఆయన సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో రానున్న రోజుల్లో చేయబోయే అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియచేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నామని, తప్పకుండా వాటన్నింటిని నెరవేరుస్తామని పేర్కొన్నారు.

# మర్రిపాడు లో జగనన్న ఆశయం-విక్రమన్న సంకల్పం కార్యక్రమం





మర్రిపాడు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : జగన్న ఆశయం-విక్రమన్న సంకల్పం ప్రచార కార్యక్రమాని మర్రిపాడు మండల కేంద్రంలో స్థానిక వైసీపీ మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు అద్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు నాయుడుతో పాటు సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు. జగనన్న ఆశయం %--% విక్రమన్న సంకల్పం కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహం నింపుతోంది. ఇప్పటి వరకు సచివాలయాల పరిధిలో గల గ్రామ పంచాయతీల్లో జరిగిన అభివృద్ధిని ఓ వైపు ప్రజలకు వివరిస్తూ వాటితో పాటు వృద్ధాప్య, దివ్యాంగ, వితంతు పించన్లు పొదుపు మహిళలకు ఆసరాతో పాటు జగన్నన చేదోడు, అమ్మఒడి, విద్యాదీవెన తదితర పథకాల్లో తమ గ్రామాల్లో జగనన్న ఎంత మందికి లబ్ది చేకూర్చారో వివరిస్తూ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి అమలు చేస్తున్న వివరాల ప్రతులను చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వైఎస్సార్సీపీ గెలుపే ధ్యేయంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమన్న ను గెలిపోయించాలని వారు కోరారు.

# తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు : ఉదయగిరిలో ఉపాధ్యాయుల సంఘాల ధర్నా

**అపరిస్కృత సమస్యల సాధనకై ఉపాధ్యాయ సంఘాలు ధర్నా**



ఉదయగిరి ఫిబ్రవరి 29 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఏళ్ల తరబడి బకాయిలో ఉన్న తమ సొమ్మును వెంటనే చెల్లించాలని ఉదయగిరి ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యారంగ, ఉపాధ్యాయ, ఆపరిస్కృత సమస్యల సాధనకై ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంపరిష్కరించాలని వారు కోరారు. ఉపాధ్యాయుల ఐక్యత వర్ధిల్లాలని, ఏపీటీఎఫ్ జిందాబాద్ అంటూ, రాష్ట్ర ప్రభుత్వం భాకి పడ్డ పాత బకాయిలను వెంటనే చెల్లించాలని, ఐ ర్ ను తక్షణమే ప్రకటించాలని, సి పి ఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను ప్రవేశపెట్టాలని, 117 జీవోను రద్దు చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులపై బనాయించిన కేసులను ఎత్తివేయాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ మేరకు నెల్లూరులో చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులధర్నాకు తమ పూర్తిగా సంఘీభావం తెలుపుతున్నామంటూ పేర్కొన్నారు. అనంతరం తహసిల్దార్ అందుబాటులో లేనందునకార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కు మెమొరడం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఓ శ్రీనివాసరాజు, దుత్తలూరు, వరికుంటపాడు మండల శాఖల అధ్యక్షులు సత్తెనపల్లె ఓబులేష్, మాధవ రాజు, బాలకృష్ణ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఖాదర్ బాషా ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి జడ్జిగా భారతీ సిద్ధ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్టు స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ గా భారతి సిద్ధ గురువారం బాధ్యతలు చేపట్టారు ఆమె నెల్లూరు ఎస్సీ ఎస్టీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందారు అనంతరం ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్టు స్పెషల్ జ్యుడీషియల్



మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ బాధ్యతలు చేపట్టారు కోర్టు సిబ్బంది అభినందనలు తెలిపారు

## రైతులుతో మరియు ఏవి ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన వ్యవసాయ అధికారులు

కూసుమంచి వాస్తవ తెలంగాణ : ఈరోజు కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర కూసుమంచి మండల ఏఈఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్ లోని ఈ కేవైసీ మరియు ఎన్ పీసీఐ పెండింగ్ ఉన్న రైతులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ప్రతి మంగళ మరియు శుక్రవారాలలో రైతు వేదికలలో ఏఈవోలు రైతులకు శిక్షణ కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. పంట నమోదు ఇంకా ఏమైనా మిగిలి ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కూసుమంచి లోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ఏర్పాటు చేయబడిందని, త్వరలో విసి యూనిట్ ప్రారంభోత్సవం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ


అధికారి రాముదుగు వాణి మరియు ఏఈవోలు పాల్గొన్నారు.

## డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేయడం హర్షించదగ్గ విషయం



-సాల్వేరు ప్రవీణ్ కుమార్

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 83 రోజులలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 11062 పోస్టులను భర్తీ చేయడం హర్షించదగిన విషయమని యాదాద్రి యూత్ కాంగ్రెస్ నాయకులు సాల్వేరు ప్రవీణ్ కుమార్ అన్నారు. సీఎం రేవంత్ పాలన ప్రజా పాలనకు, ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అని అన్నారు. పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం ఎన్నికల ముందు 5089 పోస్టులకు మాత్రమే

## అధికారులతో కలిసి పర్యటించి పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజిగిరి నియోజకవర్గం లోని వినాయక్ నగర్ డివిజన్ లో శివనగర్ కాలనీ, టెలికామ్ కాలనీ, కాకతీయ నగర్, దిన్ దయల్ నగర్ పలు కాలనీలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. శివనగర్ కాలనీలో కాలనీ వాసులు డ్రైన్ బాక్స్ పెంచాలని అదేవిదంగా రోడ్డు సమస్యలు త్రీ ఫేస్ కరెంటు కావాలని కోరారు. టెలికామ్ కాలనీ లో రోడ్డు కావాలని కాలనీ వాసులు కోరారు. కాకతీయ నగర్లో ప్రధానంగా పెరల్స్ హై స్కూల్ నుంచి నాగ లక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు రోడ్డు కావాలని కాలనీ వాసులు కోరారు. కాకతీయ నగర్ రోడ్ నాలా నిర్మించడం వల్ల రోడ్డు తవ్వి వదిలేసారు, డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్నామని తెలిపారు. దిన్ దయాల్ నగర్ లో ప్రదానంగా డ్రైనేజీ సమస్యలతో గత కొన్నెలుగా బాధ పడుతున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీ వాసులతో కలిసి మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ రాజు కి సమస్యలను వివరించారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి సత్వరమే సమస్యలను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమ%శీ%లో డిఈ మహేష్, లక్ష్మమాన్, ఈఈ- సత్య లక్ష్మి, స్వరూప, లౌక్య ఎఈ నవీన్ నాయకులు బద్ద పరుశురాం రెడ్డి,అంజయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు



## నూతన వధూవరున్న ఆస్వరించిన ఓబీసీ సెల్ నాయకుడు వేణు

కూసుమంచి వాస్తవ తెలంగాణ : ఈరోజు 29/2/24 నేలకొండపల్లిలో శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ నందు రిటైర్ హాస్టల్ వార్డెన్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు వారి పెద్ద కుమారుడు వంశీ సింధుల వివాహ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పాలేరు డివిజన్ మాజీ అధ్యక్షులు సూరేపల్లి రవి నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనాథ్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు



## పౌరసరఫరాల శాఖ అధికారి వినతి పత్రం అందజేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పౌర-సరఫరాల శాఖ అధికారి ఎన్.విజయ లక్ష్మి కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని వికలాంగుల కుటుంబాలకు జి. ఓ నెం.61 2002 సం" ప్రకారం అంత్యోదయ కార్డు ద్వారా 35.కిలోల బియ్యం ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అంతకు ముందు ఉప్పల్ సివిల్ సప్లయ్ ఆఫీసులో కూడా సంబధిత అధికారిని కలిసి అక్కడ కూడా ఈ యొక్క అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మా యొక్క వినతి మేరకు డి.ఎస్. ఓ ఎన్ విజయ లక్ష్మి సానుకూలంగా స్పందించారు.సకాలంలో మా సమస్య పరిష్కారం అయెలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.వినతి పత్రం సమర్పించిన వారిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ అర్.కృష్ణ నాయక్ జ్యోతి శోభ విజయ లక్ష్మి నాగయ్య రజిత తదితరులు పాల్గొన్నారు.ఈ వినతి పత్రం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది

## మార్చి మూడున జరిగే ఆల్ ఇండియా విప్లవ పార్టీ ల మహాసభను విజయవంతం చేయండి



కూసుమంచి వాస్తవ తెలంగాణ: కూసుమంచి మార్చి 3 చలో ఖమ్మం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, పిసిసి సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ ఆర్. ఐ. విప్లవ పార్టీల ఆలిండియా మహాసభలు మార్చి మూడో తారీఖున భారీ బహిరంగ సభ 4.5 తేదీలలో మహాసభల ను విజయవంతం చేయాలని ఈరోజు కూసుమంచి మండల సెంటర్లో మైక్ ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ బందెల వెంకయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకుడు శివలింగములు మాట్లాడుతూ దేశంలో సిద్ధాంతం పేరుతో విప్లవకారులు తప్ప ఐక్యమయ్య పరిస్థితి లేదని. రానున్న రోజుల్లో విప్లవకార్లంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే మూడు విప్లవ పార్టీల ఐక్యత ఆల్ ఇండియా మహాసభలు జరుపుకోవాలని అవసరం ఏర్పడిందని వారన్నారు. చౌటపల్లి. నరసింహుల గూడెం. గైగోల్లపల్లి. పాలేరు. జుజులరావుపేట. గట్టు సింగారం. జక్కేపల్లి. పెరక సింగారం. ముత్యాల గూడెం. చేవమ్మ. కేశవపురం. జీల చెరువు. అగ్రహారం. నేలపట్ల. కేశవపురం. గోపాలరావుపేట. పోచారం. నాయకన్ గూడెం తదితర గ్రామాలలో చలో ఖమ్మం విజయవంతం చేయాలని ప్రచారం చేయడం జరిగినది. మార్చి మూడు మధ్యాహ్నం నాలుగు గంటలకు డిగ్రీ కాలేజీ నుండి పెవిలియన్ గ్రౌండ్ వరకు భారీ ప్రదర్శన. ఐదు గంటలకు భారీ బహిరంగ సభ జరుగుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల నాయకులు రాథోడ్ మచ్చు నాయక్, కొమ్ము రోశయ్య, నలగాటి ఆశయ. నలగాటి మైసయ్య. సుంచు రాములు. నావిలే

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం మంగళ పేట్ కు చెందిన అంజయ్య కూతురు మౌనిక (శ్రావణి) మా ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రమేష్, సాయిలు, సిద్దు, తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ తదితరులు ఉన్నారు.



## జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించిన సీనియర్ జర్నలిస్టు "డాక్టర్" బంటు కృష్ణను సన్మానించిన టిఎస్ జె ఏ జర్నలిస్టులు



సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 29 (వాస్తవ తెలంగాణ న్యూస్) : పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజంలో పిహెచ్ డి చేసి డాక్టరేట్ పట్టా పొందడంతో పాటు బంగారు పతకాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత "డాక్టర్" బంటు కృష్ణను తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి, రాష్ట్ర కమిటీ,ఉమ్మడి జిల్లా కమిటీ, సభ్యులు గురువారం సాయంత్రం బంటు కృష్ణ గృహానికి వెళ్లి ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కందుకూరి యాదగిరి మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో గత 30 సంవత్సరాలుగా స్థానిక వార్తలతో పాటు జాతీయ అంతర్జాతీయ కథనాలతో వివిధ పత్రికల్లో వార్త కథనాలు రాస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండి జర్నలిజం పై తన చేసిన ప్రత్యేక పరిశోధన, అధ్యయనం ద్వారా పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ సాధించడం పట్ల జర్నలిస్టు సమాజం అంతా హర్షిస్తుందని తెలిపారు. జర్నలిజం అంటేనే కత్తి మీద సాము లాంటి వృత్తి అని, ఇలాంటి వృత్తిలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ తనతోటి జర్నలిస్టులకు, కొత్తగా జర్నలిజం రంగంలోకి వచ్చిన వారికి, వస్తున్న వారికి అనేక సలహాలు, సూచనలు చేస్తూ అందిస్తూ మార్గదర్శకుడుగా ఉంటూ, జర్నలిస్టు వృత్తికి వన్నె తీసుకొస్తూ జర్నలిజంలో అగ్ర శిఖరాలకు చేరుకొని అరుదైన ఘనతను బంగారు పతకం సాధించి సూర్యాపేట పేరును దిగంతాలకు చాటి మంచి పేరు తీసుకొచ్చిన బంటు కృష్ణ ఎంతోమంది పాత్రికేయులకు ఆదర్శంగా నిలబడ్డారని ప్రశంసించారు. జర్నలిస్టుల అసోసియేషన్లకు, యూనియన్లకు అతీతంగా గోల్డ్ మెడల్ సాధించిన బంటు కృష్ణ ను సన్మానించడం తమ వృత్తిని గౌరవిస్తున్నట్లు భావిస్తున్నామన్నారు. జర్నలిస్టులు అందరూ ఐకమత్యంగా ఉండి ఒకరినొకరు గౌరవించుకోవాలని, ఎక్కడా చులకన కావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బంటు కృష్ణ మాట్లాడుతూ జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించిన తనను తోటి సహచర జర్నలిస్టులు గుర్తించి సన్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలుపుతూ సమాజానికి జర్నలిస్టులు ఆదర్శంగా ఉండాలని అన్నారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దుర్గం బాలు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువరన్ ఆచార్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి సైదయ్య, సూర్యాపేట పట్టణ కార్యదర్శి తప్పి అనిల్,అసోసియేషన్ సభ్యులు వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ అందించడం హర్షణీయం

కూనూరి సాయికుమార్ గౌడ్

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పి నేడు అమలు చేయడం పట్ల ప్రముఖ వ్యాపారవేత్త కూనూరి సాయికుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం వాస్తవ తెలంగాణ దినపత్రిక విలేకరితో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారెంటీలను 100శాతం అమలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ మాటిస్తే శిలాశాసనమని అన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించే ప్రతి పక్ష నాయకులు ప్రజలకు మేలుచేయాలని చూడాలిగాని ఆరు గ్యారెంటీలు ఎలా అమలుచేస్తారు ? సాధ్యం అవుతుందా మీవల్ల అని విమర్శించడం సరైన విధానం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీలలో 4నెరవేర్చిందని మిగతా రెండు త్వరలో నెరవేర్చబోతుందని అందుకు నిదర్శనమే ఈ 4గ్యారెంటీలు. ప్రతి పక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల పట్ల ప్రజలను అపోహలకు గురిచేస-్తున్నారని, ఇవేవీ ప్రజలు నమ్మరని, రాబోయో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశా-రు.



## ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ అర్జున్ రావు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ తార్నాక :ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ కె అర్జున్ రావు నియామకం. తార్నాకలోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రొఫెసర్ గా ప్రొఫెసర్ కే అర్జున్ రావును నియమిస్తున్నట్లు వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందుకున్న ప్రొఫెసర్ కె అర్జున్ రావు మాట్లాడుతూ నాకెంతో ఇష్టమైన వృత్తిలో కొనసాగుతూ ప్రిన్సిపాల్ గా అవకాశం దక్కినందుకు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచే విద్యార్థులను చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సాఫ్ట్వేర్ కంపెనీ యజమాని ఆత్మహత్య



అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలక్ట్ ప్రైమ్ సాఫ్ట్వేర్ కంపెనీ సీఈవో కాశీ విశ్వనాథ్ (38) డిప్రెషన్ కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అమెరికాలో సాఫ్ట్వేర్ కంపెనీ పెట్టాలని అది కుదరక భారత్ తిరిగి వచ్చి డిప్రెషన్ కు గురై దుర్గా హోమ్స్ పేస్ 2 ఆఫీస్ రూమ్ లో కిటికీ ఊచలకు చున్నితో ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుడి భార్య వినీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆర్ ఎఫ్ సి ఏల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై రీజనల్ లేబర్ కమిషనర్ కలసిననాయకులు.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ఆర్ ఎఫ్ సి ఏల్ ( రామగుండం) లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై రీజనల్ లేబర్ కమిషనర్ సెంట్రల్ హైదరాబాద్ గారిని ఇవాళ కలిసి మాట్లాడటం జరిగింది కార్మికులకు మినిమం వే జస్ చెల్లించాలని 8 గంటల. పని విధానం ఉండాలని, నెలకు 26 రోజుల పని దినం కలిపించాలని, బ్యాగర్స్ స్టి క్చుర్స్ సమస్యలపై ఆర్ ఎఫ్ సి ఎల్ యజమాన్యం .కార్మికులపై పనిభారం పెంచుతున్న తీరును ఆర్ ఎల్ సి, ఏఎల్ సి కి వివరించడం జరిగింది.విషయాలను అన్నింటిని విని సానుకూలంగా స్పందించారు యజమాన్యాలు కార్మికుల సమస్యలపై మొండితనాన్ని నిరంకుశత్వాన్ని విడనాడాలని పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్షులు ఐ కృష్ణ ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులంతా ఐఎఫ్టియు నాయకత్వం లో యజమాన్య విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు, %u% రామ్ కి, పి శ్రీకాంత్, ఐ శ్రావణ్, కె రూపేష్, %ఎ% తిరుపతి, %ూ% రాకేష్ , బి సంతోష్ పాల్గొన్నారు.

# జిన్నారంలో ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ



జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండల కేంద్రంలో తాంబేలు గుట్ట వద్ద నిర్మిస్తున్న నూతన శివాలయంలో శివదీక్ష సా-్వముల మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల పండగగా సాగింది. ఉదయం నుండి గణపతి పూజ అనంతరం శివుడికి ప్రత్యేక అర్చన అభిషేకాలు శివ స్వాములు నిర్వహించారు. శివ స్వాముల మహా పడిపూజకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, స్థానిక ఎంపీపీ రవీందర్ గౌడ్ మరియు ముఖ్య నాయకులు హాజరయ్యారు.అనంతరం భక్తులు తీర్థప్రసాదానాలు స్వీకరించారు.

# ఉద్యోగం కోసం మాజీ మహిళ హెూంగార్డు ఆమరణ దీక్ష.!

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మాజీ మహిళ హెూంగార్డు మామిడి పద్మ గురువారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు.తొలగించిన తన హెూంగార్డ్ ఉద్యోగం తనకు ఇప్పించా లని ప్రభుత్వానికి, ఉన్నత అధికారులకు గత కొన్ని రోజులుగా వివిధ రూపాలుగా నిరసనలు, ఆందోళనలతో పాటు ప్రభుత్వాన్ని వేడుకుంటు న్నారు.తన కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి,అనారోగ్యం దృష్ట్యా కొద్దిరోజులుగా ఉద్యోగం రాలేకపోయానని నాపై దయ తలచి పోలీసు అధికారులు తనకు ఉ ద్యోగం ఇప్పించాలని పద్మ వేడుకుంటుంది




# రేషన్ కార్డుల ఈ కే వై సి గడువు మరో నెల పెంచాలి.దేవి లక్ష్మీ నర్సయ్య



రేషన్ కార్డు లబ్దిదారుల ఈ కే వై సీ గడువు మరో నెల పెంచాలి. ఫిబ్రవరి 29వ తేదీతో చివరి గడువుగా ఉన్న రేషన్ కార్డుల %వనిఎషి% చాలా మంది చేతి వేలి ముద్రలు వేసుకోలేకపోయారు. ఈ మధ్యలో సమ్మక్క జాతర మరియు పోచమ్మ ఎన్నో దేవుళ్లకు చేసుకోవడం వల్ల అందువలన మరిన్ని రోజులు మార్చి 31 వరకు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర పరిసరాల శాఖ మంత్రి వర్యులు గారికి సోషల్ మీడియా మరియు పత్రిక . ప్రత్యేక పత్రిక ప్రకటన ద్వారా కోరుతున్నాను.అని తెలంగాణ ఉద్యమ కారుడు, సామాజిక స్వచ్ఛంద సేవకులు, దళిత రత్న అవార్డు గ్రహీత.దేవి లక్ష్మీ నర్స-య్య కోరారు.

# సింగరేణి కార్మికుల పదవి విరమణ కార్యక్రమం



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: స్థానిక అర్జీ వన్ పరిధి ఓసిపి ఫైవ్ లో పనిచేసి పదవీవిరమణ పొందిన ఇద్దరు కార్మికులకు గురువారం యాజమాన్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఓసిపి ఫైవ్ ప్రాజెక్టు ఆవరణంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పదవీవిరమణ పొందుతున్న ఉద్యోగులు పైడిపాల రాజయ్య - సరోజ దంపతులను, పెద్దపల్లి కృష్ణస్వామి -రాజ్య కనకలక్ష్మి లను ప్రాజెక్టు మేనేజర్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పదవీవిరమణ పొందిన కార్మికులు పదవీవిరమణ సమయంలో వచ్చిన డబ్బులను వృధాచేయకుండా , బ్యాంకుల్లో భద్రపరుచుకొని తమ శేషజీవితం సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు పైడిపాల రాజయ్య కోడలు పాట పాడి సింగరేణి అధికారులను కార్మికులను సంతోషపరచారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఏఐటీయూసీ , ఐఎన్టీయూసీ, బి ఎం ఎస్ అన్ని సంఘాల నాయకులు ఇతర సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు కూడా సన్మానం చేశారు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపునకు ప్రభుత్వం సిద్ధం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని గురువారం క్లబ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే చర్చించారన్నారు. త్వరలోనే రామగుండం నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపునకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కూడా తగిన విధంగా సహకారం అందిస్తానని తెలిపారు. రామగుండం నియోజకవర్గాన్ని అన్ని మౌళిక సదుపాయాలతో సుందరంగా తీర్చిదిద్దడానికే కృషి చేస్తున్నానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎంను ఒప్పించి రూ.130కోట్ల నిధులు మంజూరు చేయించానన్నారు. గతంలో మంజూరు అయి వినియోగంలో లేకుండా ఉన్న రూ.29కోట్ల నిధులు మళ్ళిపోకుండా అభివృద్ధి కోసం ఖర్చు చేసేలా తిరిగి తేనున్నామన్నారు. నియోజవర్గంలో చాపకింద నీరులా వ్యాపిస్తున్న గంజాయిని సప్లై చేస్తున్న వారు, వినియోగిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, రామగుండం మున్సిపల్ కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్, వన్ టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి, క్లబ్ తొలి అధ్యక్షులు అల్లెంకి లచ్చయ్య, క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిల్ల శ్యామ్ సుందర్, కోశాధికారి గడ్డం శ్యామ్ కుమార్ పాటు అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు. కాగా ఈ సందర్భాన్ని పురస్కరించుకుని క్లబ్ వ్యవస్థాపకులు అల్లెంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, జక్కం మారుతి, శ్రీదాస్యం లక్ష్మయ్య, పారుపెల్లి రాజలింగం, పిట్టల మొండయ్యతో పాటు ఎమ్మెల్యే, ఇతర అతిథులను ఆత్మీయంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

# ఫుడ్ సేఫ్టీ రూల్స్ పాటించకపోతే హెూటల్స్ సీజ్ చేస్తాం శంకర్పల్లి కమిషనర్ శ్రీనివాస్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ హెూటల్ నిర్వాహకులకు షాక్ ఇచ్చారు పలు హెూటల్లో తనిఖీలు చేసి అపరిశుభ్రంగా ఉన్న హెూటళ్లకు గురువారం భారీ జరిమానా విధించారు వివరాల్లో కి వెళ్తే శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మేనేజర్ అంజన్ కుమార్ ఇన్చార్జ్ శానిటైజర్ ఇన్స్పెక్టర్ అశోక్ లు పట్టణంలోని మసుల్దార్ మండి, పల్లె రుచులు మన రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించారు. ముసుల్దర్ మండి పల్లె రుచుల్లోని హెూటల్లో వంటగది అపరిశుభ్రంగా ఉండటంపై కమిషనర్ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా మిగిలిపోయిన ఆహార పదార్థాలు రెండు నుంచి మూడు రోజుల చికెన్ మటన్ ఫ్రిజ్లో నిల్వ ఉండటం పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. వర్కర్లు శుభ్రంగా ఉండకపోవడంపై ఆయన హెూటళ్ల నిర్వాహకులపై కోపగించుకున్నారు. మసీల్దార్ మండి కి 40,000 రూపాయలు , పల్లె రుచులు కు 30 వేల రూ-పాయలు అపరాధ రుసుమును ఆయన విధించారు హెూటల్ నిర్వాహకుల తీరు మారకపోతే సీజ్ హెచ్చరించారు హెూటల్ చేస్తామని హెచ్చరించారు ఫుడ్ సేఫ్టీ రూల్స్ ప్రకారం హెూటలను నిర్వహించాలని ఆదేశిస్తూ మున్సిపల్ లోని అన్ని హెూటళ్లకు నోటీసులు జారీ చేశారు.

# గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీరామ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల యాన్యువల్ డే వేడుకలు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,గురువారం




రోజు న గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న 'శ్రీరామ విద్యానికేతన్' ఉన్నత పాఠశాల వారు 41 సం" నుండి 42"వ వసంతంలోకి అడుగుపెడుతున్నా సందర్భంగా యాన్యువల్ డేవేడుకలకి ముఖ్యఅతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరు కావలసి ఉండగా వారి బిజీ షెడ్యూల్ కారణంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వారి బదులుగా రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. విద్యార్థులు గౌరవ వందనంతో వారికి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బొంతల రాజేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావితరా పౌరులుగా నిలవాలని, క్రమశిక్షణతో కూడుకున్నటువంటి మంచి విద్యను అభ్యసించి వారి వారి జీవితాలలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు

# అభయహస్తం లో మరో రెండు గ్యారంటీలు అమలు



-కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంది
-జిన్నారం మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాల్ రాజు గౌడ్

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన వంటి మరో రెండు హామీలను అమలు చేసింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి ఇంటికి 500 రూపాయలకే ఎస్ సిలిండర్ మరియు గృహజ్యోతి పథకంలో భాగంగా ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ఈ రెండు గ్యారెంటీలను అమలు చేసిన సందర్భంగా జిన్నారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాల్ రాజు గౌడ్ మాదారం గ్రామ ప్రజలతో కలిసి మహాలక్ష్మి గృహ జ్యోతి గ్యారంటీలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గృహ జ్యోతి మహాలక్ష్మి పథకాలు పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో సహాయపడుతుయి అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచుతుందన్నారు. నిజమైన లబ్ధిదారులకు, అర్హులకు పథకాలను అందించడం ప్రభుత్వ ఉద్దేశంన్నారు. మహిళల కళ్ళల్లో ఆనందం చూడాలనే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించిందిన్నారు. పేదల ఇంట్లో వెలుగులు నింపేందుకే సోనియాగాంధీ ఆరు గ్యారంటీలను ప్రజలకు అందజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాదారం వార్డు సభ్యులు ఠాగూర్ రాజేందర్ సింగ్, కుమ్మరి కుమార్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రమణ సింగ్, వెంకటేశం, లింగం, దుర్గా సింగ్,నరసింహా, రామకృష్ణ, మంత్రి అశోక్, తోట్ల గోవింద్, వెంకటేష్ గౌడ్, సత్యం, రాజు తదితరులు పాల్గొన్నారు

# దేశం అభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించాలి

**-ప్రజా సంక్షేమమే ప్రధాన నరేంద్ర మోడీ లక్ష్యం**
**-ప్రజా పోరు యాత్రలో అర్బన్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు**

గూడూరు, వాస్తవ తెలంగాణ :భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు చేయని అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోనే సాధ్యమైందని బిజెపి గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు.గురువారం కేంద్రం రూపొందించిన పథకాలను ప్రజల కు వివరించేందుకు చేపట్టిన ప్రజా పోరుయాత్ర అర్బన్ మండలాధ్యక్షులు అద్వీఆర్యావు గూడూరు పట్టణంలోని అన్ని వార్డుల్లో బిజెపి రాష్ట్ర,జిల్లా నాయకులతో కలిసి చేపట్టారు.ఈ యాత్రలో నాయుకులు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన చేస్తున్నారన్నారు.దేశంలో ఆడపిల్లలు కన్న తల్లిదండ్రులకు భారం కాకుండా సుకన్య సమృద్ధి యోజనా,ఆయుష్మాన్ భవ తో ఉచిత వైద్యం,ఉచిత రేషన్,గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం,ఉజ్వల పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్,ఎలాంటి ష్యూరిటీ లేకుండా 10 లక్షల వరకు బ్యాంకు రుణాలను అందిస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఇంకా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన అన్ని దేశాలు అనుసరిస్తున్నాయని భారతదేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లిన ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కరే అన్నారు. దేశంలో మొత్తం 200ల పథకాలు ప్రవేశపెట్టిన ప్రపంచంలోనే ఏకైక ప్రధాని మన నరేంద్ర మోడీ అని



పేర్కొన్నారు.ముందుగా ఉదయం కోర్ట్ సెంటర్, గాంధీ నగర్, ఇందిరమ్మ కాలనీ, రాణి పేట తదితర ప్రాంతాల్లో యాత్ర కొనసాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కోరు కమిటీ మెంబర్ సీనియర్ బిజెపి నాయకుడు దువ్వూరు గిరిధర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరావు,, ప్రజా పోరు యాత్ర అసెంబ్లీ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ బైరప్ప , అసెంబ్లీ కో కన్వీనర్ కే నరేంద్ర , టౌన్ ఉపాధ్యక్షులు.. ఐ సురేష్ బాబు, జీవి నాయుడు, బల్లిప్రభాకర్, టౌన్ ప్రధాన కార్యదర్శి ఈరుబోయిన వెంకటేష్ యాదవ్ , ప్రజపోరు యాత్ర కో కన్వీనర్ గాలి ప్రకాష్ నాయుడు, టౌన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు వేమా బాలమణి, కే భార్గవ్, జానకిరామ్ పేట బూతు అధ్యక్షులు వాసు నాయుడు , బిజెపి నాయుకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో బ్లడ్ క్యాన్సర్ పై యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ హైదరాబాద్ వారిచే అవగాహన కార్యక్రమం

వాస్తవ తెలంగాణ న్యూస్ మంచిర్యాల జిల్లా: హైదరాబాద్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ వారిచే మంచిర్యాల నార్త్ ఇన్ హొటల్లో డాక్టర్ గణేష్ జైసత్వార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రపంచంలో బ్లడ్ క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా మరియు బ్లడ్ డిజాస్టర్స్ రుగుమతలు పెరుగుతున్న దృశ్య బ్లడ్ డిజాస్టర్ మరి బ్లడ్ క్యాన్సర్లు చాలావరకు నయం చేయగలమని బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ సక్సెస్ రేట్ 80 నుండి 90% మించిపోయాయని ఎవరు కూడా బాధపడవలసిన అవసరం లేదని ఇలాంటి క్యాన్సర్లు వయ-సుతో సంబంధం లేదని ఎవరికైనా రావచ్చని భారతదేశంలో రక్త క్యాన్సర్లు ప్రతి సంవత్సరం 80000 వరకు నమోదు అవుతున్నాయని ఈ సంవత్సరం ప్రపంచ రక్త క్యాన్సర్ నెల థీమ్ నేటి నిర్ధారణ రేపటి ఆశ బ్లడ్ క్యాసె బ్లడ్ క్యాన్సర్ ను ముందస్తుగానే గుర్తించడం వల్ల పూర్తిగా నయం అయ్యే అవకాశాలు ఘననీయంగా మెరుగుపరు-స్తుంది బ్లడ్ క్యాన్సర్ లో పరిశోధన మరియు చికిత్సలు తాజా పురోగతిని కూడా హైలైట్ చేశారు, 2024 లో వచ్చే మెజార్టీ బ్లడ్ క్యాన్సర్లు ఆధునిక కీమా తెరపి ఇమ్యున్న తెరపి టార్గెట్ డ్రగ్స్, బోన్మారో ట్రాన్స్ ప్లాంటు వంటి అత్యంత ఆధునికత చికిత్స ఎంపికలతో నయం చేయగలవు, ఎందుకో ఉదాహరణ ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రాణాపాయకరమైన ఎముకల బోన్ మారో హెచ్ఎల్ఏ ట్రాన్స్ ప్లాంట్ చేయించుకున్న పెద్దపల్లి జిల్లా ధర్మారంకు చెందిన 22 ఏళ్ల అబ్బాయి ప్రస్తుతం మనవద్ద పూర్తి ఆరోగ్యంతో కనిపిస్తున్నాడు వారి తల్లి తండ్రి లను ఈ విలేకరుల సమావేశంలో హాజరయ్యారు ఈ అబ్బాయి పూర్తి నయమై ఇప్పుడు ఉద్యోగం కోసం



వెతుకులాడుతున్నాడు అని డాక్టర్ గణేష్ పత్రిక విలేకరులకు తెలియజేశారు,గత పది సంవత్సరములలో 500 కంటే ఎక్కువ విజయవంతమైన బిఎంటి లను నిర్వహించారని డాక్టర్ గణేష్ తెలియజేశారు బోన్ మారో బ్లడ్ క్యాన్సర్ ప్రపంచంలో అన్నింటికన్నా మన తెలంగాణలో తక్కువ డబ్బులతో నయమవుతుందని అదే ఇతర దేశాలతో పోలిస్తే అమెరికా,ఇంగ్లాండు,ఫ్రాన్స్, లాంటి దేశాలలో కోట్లు ఖర్చు అయితే మన ఇండియా తెలంగాణలో లక్షలలో సరిపోతుందని వ్యాధిగ్రస్తుడు పూర్తి నయమైతున్నాడని విలేకరులకు చూపించారు.బ్లడ్ క్యాన్సర్ గానీ ఎలాంటి క్యాన్సర్ గాని బోన్ మారో క్యాన్సర్ గానీ వచ్చిన యెడల ఏ ఒక్క పేషెంట్ కూడా భయపడాల్సిన అవసరం లేదని ప్రస్తుతము యశోద హైటెక్ సిటీ హైదరాబాదు వారి హాస్పటల్లో పూర్తి నయమవుతుందని డాక్టర్ గణేష్ తెలియజేశారు.

# ఒత్తిడి వీడండి ప్రణాళిక బద్ధంగా చదవండి.

**చక్కనైన చేతి రాత ను అలవర్చుకోండి.అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. జె సి ఐ ట్రైనర్ దేవి లక్ష్మీ నరస-య్య.రామగుండం ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు పరీక్షలపై అవగాహన..**



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన కోసం విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రణాళికా బద్ధంగా చదవాలని జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రైనర్ దేవీ లక్ష్మీ నరసయ్య అన్నారు. రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని రామగుండంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల టెన్త్ విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షలంటే భయం వీడితేనే తప్పకుండా ఉత్తమ ఫలితాలు సాధిసా-ౖరని తెలిపారు. ముఖ్యంగా చక్కనైన చేతిరాత ను అలవర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు తొలిమెట్టు కింద చదవడం, రాయడం సామర్థ్యాలను పరిశీలించాలని సూచించారు. పరీక్షలకు సమయ పాలన పాటిస్తూ ప్రశ్నపత్రం విధానం ప్రకారం సిలబస్‌ను దృష్టిలో ఉంచుకుని తయారు కావాలన్నారు. ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. చుట్టూ మానసిక ప్రశాంత వాతావరణంలో నిర్మించుకోవాలని పేర్కొన్నారు. గణితం సబ్జెక్టు పైన ఎక్కువగా నైపుణ్యతను పెంచుకోవాలని తెలిపారు. అనంతరం సదస్సు నిర్వహించిన జె సి ఐ ట్రైనర్స్ కు పాఠశాల కరస్పాండెంట్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనర్ వెంకటేష్, ఉమారాణి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ కుటుంబానికి 33030 రూపాయల సహాయం అందించిన తోటి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: స్థానిక గాంధీనగర్ లో గాలి సంతోష్ (సతీష్) నిర్వహిస్తూ సుమారు రెండు సంవత్సరాల నుండి క్యాన్సర్ వారితో బాధపడుతూ గత 13 రోజుల క్రితం క్యాన్సర్ వ్యాధితో మృతి చెందడం జరిగింది చనిపోయిన ఫోటోగ్రాఫర్ గాలి సంతోష్( సతీష్) కుటుంబానికి అసోసియేషన్ ద్వారా₹ 33030/- ఆర్థిక సహాయం గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా జమ చేసినటువంటి₹ 33030/- రూపా-యలను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. చనిపోయిన ఫోటోగ్రాఫర్ గాలి సంతోష్ కు ఇద్దరు చిన్నపిల్లలు కుమారుడు కుమార్తె, ఇట్టి ఆర్థిక సహాయం చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు బైరం సతీష్, అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్ కోశాధికారి బండారి ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు గూడూరు శ్యాంసుందర్ , దుస్స



మహేష్, తోగటి శ్రీధర్, గూడెల్లి శ్రీనివాస్ , రామగిరి శ్రీనివాస్ గడమల్ల రఘు, మోర విక్రమ్, గూడూరు పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ కోట్ల సుజాతమ్మ కే ఇవ్వాలి మొలగవల్లి ఉపసర్పంచ్ యం. పి.రంగన్న

ఆలూరు ఫిబ్రవరి 29 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ శ్రీమతి కోట్ల సుజాతమ్మకి ఇవ్వాలని మొలగవల్లి టిడిపి నాయకుడు ఉప సర్పంచ్ మేకల పెద్ద రంగన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు పాటుపడుతూ కార్యకర్తలకు అండగా ఉంటున్న కోట్ల సుజాతమ్మను కాదని వేరే వారికి తెలుగుదేశం పార్టీ టికెట్ ఇస్తే మేమంతా ముక్కుమ్మడిగా పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి దూరంగా ఉంటామని ఆయన అన్నారు. ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకులను ఉత్తేజపరిచి నేనున్నాను మీరు భయపడకండి మన గెలుపు ఖాయం అంటూ పార్టీ కార్యకర్తలు నాయకులకు అండగా ఉంటూ ఆలూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీని ముందంజలో ఉంచిన ఘనత శ్రీమతి కోట్ల సుజాతమ్మకి దక్కుతుందన్నారు. అలాంటి వారికి కాదని ముందు వచ్చిన చెవులు కన్నా వెనక వచ్చిన కొమ్ములు వాడి అన్నట్లు ఏ పార్టీ కార్యక్రమాల్లోని పాల్గొనని అనామకులకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు



టికెట్ కేటాయిస్తే మేమంతా ఏ విధంగా ఆయనకు సపోర్ట్ చేస్తామని అనుకున్నారు అని ఆయన అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన కోట్ల సుజాతమ్మకి టికెట్ ఇవ్వాలని ఆయన పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు ఐకాన్, జలంధర్, హుసేని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆలూరు ఎమ్మెల్యే టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న మైనార్టీ నాయకుడు డిఎస్ బాషా.

ఆలూరు ఫిబ్రవరి 29, వాస్తవ తెలంగాణన్యూస్:ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు డి ఎస్ బాషా కోరారు. ఈ సందర్భంగా ఆయన విజయవాడ ఏపీసీసీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి బలోపేతం కోసం కృషి చేస్తున్నానని అన్నారు. ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే ఆలూరు గడ్డ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.వెనుకబడిన ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గం ఓబీసీ సెల్ చైర్మన్ చాకలి మంగయ్య, మైనార్టీ



నాయకుడు నూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో జగనన్న కాలనీ వాసులకు రిజిస్ట్రేషన్ ఇంటి పట్టాలను పంపిణీ చేసిన జెడ్ పి టి సి ఏరూరు శేఖర్.

ఆలూరు ఫిబ్రవరి 29 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు పట్టణంలోని 2వ గ్రామ సచివాలయంలో తహసిల్దార్ వి చంద్రశేఖర్, ఎంపీడీవో నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆలూరు జడ్పిటిసి ఏరూరు శేఖర్, వైస్ ఎంపీపీ నాగవేణి శ్రీధర్, కో ఆప్షన్ మెంబర్ భాష తదితరులు సచివాలయాలు 1,2,3,4 పరిధిలోని జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు పొందిన మహిళలకు రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి ధ్యేయంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏ రాష్ట్రంలోని కల్పించని విధంగా సౌకర్యాలు కల్పిస్తూ సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యంగా అక్కచెల్లెమ్మలను ఆదరిస్తూ ఏ ఒక్క లోటు వారికి రాకుండా చూస్తున్న మహ వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. కావున ఇటువంటి ముఖ్యమంత్రి రాబోవు 30 సంవత్సరాలు మన రాష్ట్రాన్ని పరిపాలన చేస్తే రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు. పెత్తందారులకు పట్టం కడితే మన బతుకులు చిందరవందర అవుతాయని ఆయన అన్నారు. కావున జగనన్న ప్రభుత్వంలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఆయనకు రుణపడి ఉన్నారు ఆ రుణం తీర్చుకోవాలంటే త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై మీ ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో వైసిపి పార్టీని గెలిపించాలని ఆయన సమావేశానికి వచ్చిన మహిళలకు ఇతరులకు తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన ఈ పట్టాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం కేటాయించిన స్థలంలో సొంతిల్లు కట్టుకొని సుఖ సంతోషాలతో ఉండాలని



వారన్నారు, అంతకు మునుపు సచివాలయ ఉద్యోగుల సంఘండివిజనల్ అధ్యక్షుడు నగర డోన రాజన్న ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున మహిళలు వైసీపీ నాయకులు మరియు వాలంటీర్లు సోము, హరి, అహమ్మద్ భాషా, విజయ్ కృష్ణ, ఘని, వార్డు సభ్యురాలు జయశీల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఫీడర్ ను ఏర్పాటుచేసిన సాయిబాబా చీఫ్ జనరల్ మేనేజర్ సాయిబాబా, సూపరింటెండింగ్ ఇంజనీర్ రామ్ మోహం

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చెందిన %వాా=జు% సౌదర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఇంధనాన్ని ఆదా చేయడం ద్వారా ఇంధనం ఉత్పత్తి చేయబడింది) కొత్త ఫీడర్ (దుర్గా ఎస్టేట్స్) 33/11%ఎ% నుండి ఛార్జ్ చేయబడుతోంది. సుభాష్ నగర్ సబ్ టేషన్ గా విభజించిన తర్వాత ఇది జైరాంనగర్ నుండి %వీ%. 1కి విభజించబడింది. కొత్త ఫీడర్ , 33 కె.వి సుభాష్ నగర్ %ూా% వద్ద ఛార్జ్ చేయబడింది. ఈ కొత్త ఫీడర్ ప్రస్తుతం 1 70%ూా% లోడ్ను మోస్తున్న ప్రస్తుత 1 %×% కె.వి జయం నగర్ ఫీడర్ను విభజించడం ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త ఫీడర్ను ప్రవేశ పెట్టడంతో, జైరామ్ నగర్ ఫీడర్పై లోడ్ 170%ూా% నుండి 95%ూా%కి తగ్గించ బడుతుంది, అదనంగా 82 సంఖ్యల డి టి ఆర్ లు కొత్త 11 కె.వి ఫీడర్ అంటే దుర్గా ఎస్టేట్లకు జోడించబడ్డాయి, దానితో పాటుగా 4800 సర్వీస్ కనెక్షన్లు అందించబడ్డాయి, ఫలితంగా మెరుగైన సామర్థ్యం, సరఫరా నాణ్యత మరియు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గాయి. ఏరియా, ఈ విస్తరణ ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పబడింది శ్రీ కృష్ణ నగర్, జైరామ్ నగర్ మరియు మేడ్చల్ సర్కిల్ లోని మేడ్చల్ డివిజన్ లోని కుత్బుల్లాపూర్ సబ్ డివిజన్ లోని పేట్బషీరాబాద్ సెక్షన్లోని సుభాష్ నగర్లో అధిక-నాణ్యత సేవను అందించడానికి మా నిబద్ధతను ఈ అప్గ్రేడ్ సూచిస్తుంది. %ూూాణజూ%.ఈ



సందర్భంగా సాయిబాబా చీఫ్ జనరల్ మేనేజర్.మేడ్చల్ జోన్, రామ్ మోహం సూపరింటెండింగ్ ఇంజనీర్, మేడ్చల్ సర్కిల్, %ూా%. శ్రీనాథ్ రెడ్డి డివిజనల్ ఇంజనీర్, మేడ్చల్ డివిజన్, శ్రీదేవి డివిజనల్ ఇంజనీర్, కన్స్ట్రక్షన్, %దీ.ఎ%. రెడ్డి డివిజనల్ ఇంజనీర్, లైన్స్ మరియు ప్రొటెక్షన్, లైన్స్ మరియు ఇతర విభాగాలకు చెందిన ఇతర అధికారులు మరియు జైరాం నగర్ అసోసియేషన్, మహా నగర్ అసోసియేషన్, శ్రీ కృష్ణ నగర్ అసోసియేషన్, బౌద్ధ నగర్ అసోసియేషన్, దుర్గా ఎస్టేట్స్ అసోసియేషన్, బజరంగ్హిల్స్ అసోసియేషన్, వెన్నెల గడ్డ అసోసియేషన్ సభ్యులు మరియు సమీపంలోని నివాసితులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028